మహిళలు స్వశక్తితో ఎదుగాలి

- శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి
- గుత్తా వెంకట్‌రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు, బ్యూటీషియన్ కిట్లు అందజేత

మహిళలకు కుట్టు మిషన్లు అందజేస్తున్న మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి ట్రస్ట్ చైర్మన్ అమిత్ రెడ్డి

నల్లగొండ, జనవరి 7: మహిళలు స్వశక్తితో ఎదుగాలని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నల్లగొండలో శిక్షణ పొందిన మహిళలు జననీ, మాతృశ్రీ సంస్థల్లో టైలరింగ్, బ్యూటీషియన్లలో ట్రైనింగ్ పొందిన వారికి కుట్టుమిషన్లు, బ్యూటీషియన్ కిట్లను ట్రస్ట్ చైర్మన్, బీఆర్ఎస్ యువ నాయకుడు గుత్తా అమిత్ రెడ్డితో కలిసి ఆదివారం అందజేశారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ గుత్తా వెంకట్ రెడ్డి మెమోరియల్ ట్రస్ట్ పని చేస్తుందని అమిత్ రెడ్డి అన్నారు. మహిళలకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉంటేనే కుటుంబాన్ని ముందుకు నడపగలరని అన్నారు. కార్యక్రమంలోకనగల్ జడ్పీటీసీ చిట్ల వెంకటేశం, కౌన్సిలర్ యామ కవిత, అభిమన్యు శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నేతలు యామ దయాకర్, ఐతగోని స్వామి గౌడ్, గోపాల్ రెడ్డి, వెంకటేశ్వర రావు, హరికృష్ణ, ఇంద్రసేనా రెడ్డి ,రాధాకృష్ణ పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలి

- మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్
- హైమాస్టు లైట్లు ప్రారంభం

దామరచర్ల : హైమాస్ట్ లైట్ల ప్రారంభంలో పాల్గొన్న ఎమ్మెల్యే బీఎల్ఆర్

దామరచర్ల, జనవరి 7: గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి దాతలు సహకరించాలని ఎమ్మెల్యే బి.లక్ష్మారెడ్డి కోరారు. మండలంలోని కొండ్రపోల్ నార్కట్‌పల్లి-అద్దంకి ప్రధాన రహదారి వెంట ఉన్న మైసమ్మ ఆలయం వద్ద ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ఆదివారం ప్రారంభించారు. హైవే పక్కనే ఉన్న ఆమ్మవారి ఆలయం వద్ద రాత్రి వేళల్లో భక్తులు ఇబ్బందులు పడుతున్న క్రమంలో బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంటు పగిడి జీడయ్య యాదవ్ రూ. లక్ష వ్యయం తో ఈ లైట్లను ఏర్పాటు చేశారు. సందర్భంగా ఎమ్మెల్యేను, జీడయ్యను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, సర్పంచ్ పరంగి రాంబాబు, నాయకులు గాజుల శ్రీనివాస్, వేణుగోపాల్ రెడ్డి, వెంకన్నయాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మిర్యాలగూడ : దశరథ మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అన్ని యాజమాన్య పాఠశాలల విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం వ్యాసరచన, డ్రాయింగ్, క్విజ్ పోటీలు వంటి పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బీఎల్ఆర్ హాజరై ప్రశ్నాపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ స్వయంపాకుల విశ్వనాథవర ప్రసాద్, ఎంఈఓలు బాలాజీనాయక్, బాలు, పాఠశాల హెచ్ఎం ధర్మనాయక్, నాయకులు స్కైలాబ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

గురుకుల విద్యాలయాల్లో కేర్ టేకర్లను నియమించాలి

- పీఆర్‌జీటీఏ(పీఆర్టీయూటీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు దిలీప్‌కుమార్‌రెడ్డి

రామగిరి, జనవరి 7 : గురుకుల విద్యాలయాల్లో ఉపాధ్యాయులను బోధనేతర విధుల నుంచి తప్పిస్తూ కేర్ టేకర్లను నియమించాలని పీఆర్‌జీటీఏ (పీఆర్టీయూటీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు వేమిరెడ్డి దిలీప్‌కుమార్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండ పీఆర్టీయూ భవన్‌లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా గురుకుల ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అనంతరం టేబుల్ క్యాలెండర్ ఆవిష్కరించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు వి.ఫణికుమార్, జనరల్ సెక్రటరీ కె. నారాయణరెడ్డి, పీఆర్‌జీటీఏ రాష్ట్ర జనరల్ సెక్రటరీ ఎ. నరేశ్, ఉపాధ్యక్షుడు ఎం. వేణు ప్రసాద్, సెక్రటరీ స్వప్న, జాయింట్ సెక్రటరీ ఉప్పు అశోక్, శ్రీనివాసచారి, ఐ.నిర్మాలానందం పాల్గొన్నారు.

పీఆర్‌జీటీఏ జిల్లా కార్యవర్గం ఎన్నిక

పీఆర్‌జీటీఏ జిల్లా కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఎంజేపీబీసీ జిల్లా అధ్యక్షుడిగా యం.దిలీప్‌కుమార్, జనరల్ సెక్రటరీ జి. భావన రుషి, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా కె. రాజ్‌కుమార్, వైస్ ప్రెసిడెంట్‌గా జి. సుధాకర్, సెక్రటరీగా సీహెచ్. సోమన్ జి. మైనార్టీ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షుడిగా ఎం.సూర్యనారాయణ, జనరల్ సెక్రటరీగా పి. మమత, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సీహెచ్.సంధ్యారాణి, వైస్ ప్రెసిడెంట్ నాగేశ్వర్‌రావు, సెక్రటరీ ఎండీ .అబ్దుల్, మాజిద్, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా సోషల్ వెల్ఫేర్ జిల్లా అధ్యక్షుడిగా జి. నాగేంద్ర, జనరల్ సెక్రటరీగా డి. సారిక, వైస్ ప్రెసిడెంట్ కె. సుదన్వాచారి, ఎస్. కృష్ణయ్య, అసెసియేట్ ప్రెసిడెంట్ ఆర్. అంజయ్య, సెక్రటరీగా ఎ.మణెమ్మను ఓటింగ్ పద్ధతిలో ఎన్నుకున్నారు.

ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ప్రారంభం

దామరచర్లలో మండలస్థాయి క్రికెట్ పోటీలను ప్రారంభిస్తున్న నాయకులు

దామరచర్ల, జనవరి 7 : సంక్రాంతి సందర్భంగా మండల కేంద్రంలో యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను సర్పంచ్ బంటు కిరణ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు ఐక్యతను పెంచుతాయన్నారు. విజేతలకు మొదటి బహుమతిగా రూ. 20వేలు అందజేయనున్నట్లు ఆయన ప్రకటించారు. షేక్ ఘని ద్వితీయ బహుమతి కింద రూ.15 వేలు, తృతీయబహుమతి రూ.12వేలు , కందుల నర్సింహారెడ్డి, ఎంపీటీసీ సోము సైదిరెడ్డి రూ. 10వేలు తృతీయ బహుమతిగా అందజేస్తున్నట్లు ప్రకటించారు. కార్యక్రమంలో పడిగెపాటి కోటిరెడ్డి, నాగిరెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ప్రభాకర్‌రావు మృతికి నివాళి

ప్రభాకర్‌రావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పిస్తున్న బీసీ జేఏసీ నాయకుడు మారంశ్రీనివాస్,ఉద్యోగులసంఘం అధ్యక్షుడు రాపోలు పరమేశ్

మిర్యాలగూడ టౌన్, జనవరి 7 : పద్మశాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, విశ్రాంత తాసిల్దార్ మచ్చప్రభాకర్ రావు ఆదివారం హైదరాబాద్‌లో మృతి చెందారు. పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బీసీ జేఏసీ నేతలు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ నాయకుడు మారంశ్రీనివాస్, ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రాపోలు పరమేశ్, పద్మశాలీ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పున్నా రాములు, నాయకులు తిరందాసు విష్ణు, నాయకులు పోలగాని వెంకటేశ్వర్లు, గాదగోని మహేశ్,నాయకులు రుషికేశ్వర్ రాజు,శ్రీనివాస్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

FLAT FOR SALE
★HAYATHNAGAR: Walkable Distance, Vijayawada Highway, Beside Bus Stop, Sup. Luxurious 3 BHK Flats, Ready to move, 2 side 30' Rd. Ph: 9247326642 / 9849801477.
NT-314488

WANTED
★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. Ph: 9640400073/9160900024.
NT-319407-All

WANTED
★ప్రముఖ సంస్థ హాలియా నందు పని చేయుటకు పారిశుద్ధ్య కార్మికులు మరియు హెల్పర్స్ వెంటనే కావలెను. హాలియా ప్రాంతం వారికి అధిక ప్రాధాన్యత ఇవ్వబడును. Ph: 7675910480.
NT-319652

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు...

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | సూర్యాపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | కోదాడ : 9182777196 | చౌటుప్పల్ : 9182777638

అండర్- 23 రాష్ట్ర క్రికెట్ టీమ్‌కు ఉరుమడ్లవాసి ఎన్నిక

చిట్యాల, జనవరి 7 : ఉరుమడ్లకు చెందిన క్రికెట్ క్రీడాకారుడు పాకల మధు యంగ్ స్టార్ క్రికెట్ లీగ్ తెలంగాణ అండర్-23 టీమ్ ఎన్నికయ్యారు. ఇటీవల ప్రకటించిన టీమ్‌లో మధును కూడ ఎంపిక చేసినట్లు ప్రకటించారు. ఈ సం దర్భంగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం మధును అభినందించి, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కోనేటి యాదగిరి, సైదులు, బొడ్డు శ్రీను, జనార్దన్ పాల్గొన్నారు.

గౌడ సంఘం చిట్యాల అధ్యక్షుడిగా రమేశ్

చిట్యాల, జనవరి 7 : గౌడ సంఘం చిట్యాల పట్టణాధ్యక్షుడిగా మారగోని రమేశ్ గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం జరిగిన సంఘం సమావేశంలో రమేశ్‌తో పాటు ప్రధాన కార్యదర్శి పబ్బతి సత్యనారాయణ, కోశాధికారిగా రేగులగడ్డ నర్సింహ, ఉపాధ్యక్షుడిగా మేకల సురేశ్, పంతంగి వెంకన్న, ఉయ్యాల మల్లేశ్, పుల్లెంల చంద్రయ్య, కాసుల సత్యనారాయణను ఎన్నుకున్నారు. మేకల శివగౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో మారగోని ఆంజనేయులు, పెద్దగోని మల్లయ్య, మేకల అంజన్‌కుమార్,మారగోని శ్రవణ్, పల్లె వెంకన్న పాల్గొన్నారు.

నకిరేకల్ సమితి మాజీ అధ్యక్షుడు లింగయ్య సేవలు మరవలేనివి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

శాలిగౌరారం: గురజాలలో లింగయ్య విగ్రహావిష్కరణ చేసి మాట్లాడుతున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

శాలిగౌరారం, జనవరి 7: నకిరేకల్ తాలూకా ప్రజలకు కామ్రేడ్ లింగయ్య చేసిన సేవలు మరువలేనివని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ సమితి మాజీ అధ్యక్షుడు పనికెర లింగయ్య స్వగ్రామమైన మండలంలోని గురజాలలో ఆదివారం లింగయ్య ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈసందర్భంగా లింగయ్య విగ్రహాన్ని ఆవిష్కరించి అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడారు. పీడిత ప్రజల అభివృద్ధి కోసం అలుపెరుగని వీరుడు యోధుడని, ప్రజల సమస్యల సాధన కోసం లింగయ్య సేవలు చిరస్థాయిలో గుర్తుండిపోతాయన్నారు. లింగయ్య స్థూపం వద్ద నివాళులర్పించి మౌనం పాటించారు. కార్యక్రమంలోజడ్పీటీసీ ఎర్రణీలాయాదగిరి, సర్పంచ్ గుండా శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ తాళ్లూరి మురళి, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు అన్నెబోయిన సుధాకర్, మండలాధ్యక్షుడు కందాల సమరంరెడ్డి, నోముల జనార్దన్, బొడ్డు సోమలింగయ్య, చెలకాని మల్లయ్య, పనికెర కిష్టయ్య, జహంగీర్, నసుబోతుల అంజయ్య, పాల్గొన్నారు.

పెండింగ్ పనులను పూర్తి చేయాలని ఎమ్మెల్యేకు వినతి

నార్కట్‌పల్లి : మండలంలో పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరుతూ సీపీఎం మండలకమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణవెల్లెంల ఉదయ సముద్రం ప్రాజెక్టు, పిల్లాయిపల్లి ధర్మారెడ్డి కాల్వ, డబుల్ బెడ్రూం ఇండ్లు పెండింగ్ పనులను పూర్తి చేయాలని కోరారు. కార్యక్రమంలోకార్యక్రమంలో సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు ఎస్ఆర్ వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ కల్లూరి యాదగిరి, చెరుకు పెద్దులు, చింతపల్లి బయ్యన్న, దండు రవి, జాల యాదయ్య పాల్గొన్నారు.

డిండిలో నేడు దేవరకొండ ఎమ్మెల్యే బాలూ నాయక్ పర్యటన

దేవరకొండ, జనవరి 7: నియోజకవర్గంలోని డిండి, దేవరకొండ మండలాల్లో ఎమ్మెల్యే నేనావత్ బాలూనాయక్ పర్యటించనున్నట్లు పీఆర్ఓ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవరకొండ మండలం వైదొని వంపులో విగ్రహప్రతిష్ఠ, డిండి మండల సర్వసభ్య సమావేశానికి హాజరు కానున్నట్లు పేర్కొన్నారు.

నేడు గర్భిణులకు ఆరోగ్య శిబిరం

నకిరేకల్, జనవరి 7 : నకిరేకల్ పట్టణంలోని సువర్ణ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో సోమవారం గర్భిణులకు ఆరోగ్య శిబిరం నిర్వహించనున్నట్లు రామకృష్ణ సేవా సమితి, సూర్యాపేట ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొంది. అనుభవజ్ఞులైన వైద్యులతో ఈ శిబిరాన్ని నిర్వహించనున్నట్లు, నకిరేకల్, కేతేపల్లి పరిసర ప్రాంతాల గ్రామాల్లో గర్భిణులు వినియోగించుకోవాలని సూచించారు.

నేడు అనుముల మండల సమావేశం

హాలియా, జనవరి 7 : అనుముల మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ గోళ్ల లక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11గంటలకు నిర్వహించే సమావేశానికి ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హాజరుకావాలని సూచించారు.

9న మహిళలకు ఉచిత క్యాన్సర్ పరీక్షలు

తిప్పర్తి, జనవరి 7 : కోమటి రెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో ఈ నెల 9న మహిళలకు ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు, క్యాన్సర్‌వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. 30 ఏండ్ల పైబడిన మహిళలందరూ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళలు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా దుర్గయ్య

మిర్యాలగూడటౌన్, జనవరి 7 : బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన ఎర్రబెల్లి దుర్గయ్యను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆదివారం నియామక పత్రం అందించారు. ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ బీసీల జనగణన చేసిన తర్వాతనే ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలన్నారు. దుర్గయ్య మాట్లాడుతూ తన నియామకానికి కృషి చేసిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, సుధా కర్, మహేశ్, రాంబాబు యాదవ్ పాల్గొన్నారు.

విద్యాలయాల అభివృద్ధికి స్వాన్ దోహదం

స్వాన్ సమావేశంలో మాట్లాడుతున్న ఎడ్ల సత్తిరెడ్డి

నార్కట్‌పల్లి, జనవరి 7: పూర్వ విద్యార్థుల తోడ్పాటుతో విద్యాలయాల అభివృద్ధికి స్వాన్(స్టూడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్) ఎంతో దోహదపడుతుందని స్వాన్ వ్యవస్థాపకుడు ఎడ్ల సత్తిరెడ్డి అన్నారు. పట్టణంలోని శబరి గార్డెన్‌లో ఆదివారం స్వాన్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సమావేశం నిర్వహించారు. 1995 నుం,ఇ 2018 వరకు స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. రోడ్డు ప్రమాదంలో చనిపోయిన పూర్వ విద్యార్థులకు, అనారోగ్యంతో చనిపోయిన విద్యార్థులకు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సత్యనారాయణ, రవీందర్, మహేశ్, ఉపాధ్యాయులు వనజాత పృథ్వీ రాణి, ఉదయశ్రీ, యాదగిరి రెడ్డి పాల్గొన్నారు.

చట్టాలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలి

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న న్యాయ సేవాసమితి సభ్యులు

తిరుమలగిరి(సాగర్), జనవరి 7: ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సమాచార హక్కు ప్రజావేగుల న్యాయ సేవాసమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు కన్నెకంటి క్రాంతికుమార్ అన్నారు. మండలంలోని ఘూత్‌తండాలోని గిరిజనులకు ఆదివారం ఆయన అవగాహన కల్పించారు. సమాచార హక్కు చట్టం, నాల్సా, యునిసెఫ్, లోక్ అదాలత్ వంటి వాటిపై అవగాహన కల్పించే విధంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మెగావత్ రాంజి, గొట్టిముక్కల శివశంకర్, కంచర్ల వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, శ్రీనివాస్, పాల్గొన్నారు.

తైక్వాండో కలర్ బెల్ట్ ప్రమోషన్ పరీక్షల్లో చిన్నారుల ప్రతిభ

తైక్వాండో బెల్ట్ ప్రమోషన్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన తైక్వాండో క్రీడాకారులు

నల్లగొండ రూరల్, జనవరి 7: తైక్వాండో అసోసియేషన్ అధ్వర్యంలో నల్లగొండ పట్టణంలోని ప్రకాశం బజార్‌లో ఉన్నా విన్నర్స్ వరల్డ్ తైక్వాండో అకాడమీలో ఆదివారం నిర్వహించిన తైక్వా ండో కలర్ బెల్ట్ ప్రమోషన్ పరీక్షల్లో పట్టణానికి చెందిన తైక్వాండో క్రీడాకారులు సత్తా చాటారు. ఈ సందర్భంగా తైక్వాండో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ,మాస్టర్ ఎ.ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కలర్ బెల్ట్ ప్రమోషన్ పరీక్షలో 70 మంది విద్యార్థులు వివిధ రకాల బెల్టలలో ప్రమోట్ అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో చీఫ్ ఎగ్జామినర్‌గా మాస్టర్ విష్ణు, సురేష్, శ్రీరామ్ లు వ్యవహరించారు. కార్యక్రమంలో ఎండీ యూనుస్ కమాల్, సరయు, శ్రేష్ట , అక్షయ, ముహీత్, నవాజ్ ,అభిరామ్, సాద్ పాల్గొన్నారు.

గుండెపోటుతో యువతి మృతి

- నేత్రాలను ఆస్పత్రికి దానం చేసిన కుటుంబ సభ్యులు

అనూష (ఫైల్)

మిర్యాలగూడ, జనవరి 7: మిర్యాలగూడ పట్టణానికి చెందిన ఓ యువతి ఆదివారం గుండె పోటుతో మృతి చెందింది. మిర్యాలగూడ పట్టణం నెహ్రూనగర్‌కు చెందిన రవిగుప్తా విజయలక్ష్మి దంపతుల కుమార్తె ఇద్దరు కుమార్తెలు, కుమారుడు. పెద్ద కుమార్తె గుండా అనూష(25) ఇంటి వద్దనే ఉంటూ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నది. ఇంట్లో అంతసేపు చలాకీగా తిరుగుతున్న అనూష ఉదయం ఆకస్మాతుగా కుప్పకూలిపోయింది. తల్లిదండ్రులు ఆసుపత్రికి తరలించేలోపు మృతిచెందింది. అనూష నేత్రాలను వాసవీ వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం ఆసుపత్రికి అందజేశారు.

ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- బీయూ రాష్ట్ర అధ్యక్షుడు బాబు

రామగిరి, జనవరి 7 : ఆర్టీసీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ రాష్ట్ర అధ్యక్షుడు బాబు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. నల్లగొండలోని మగ్దూం భవన్‌లో ఆదివారం నిర్వహించిన నల్లగొండ రీజియన్ జనరల్ బాడీ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆర్టీసీలో కార్మిక సంఘాలను వెంటనే పునరుద్ధరించాలని, గుర్తింపు ఎన్నికలు జరపాలన్నారు. సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు పల్లా దేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ కార్మికులంతా ఏఐటీయూసీ జెండా కింద హక్కుల కోసం పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకట్‌గౌడ్, ఏఐటీయూసీ కార్యదర్శి దేవేందర్‌రెడ్డి, మంగ, బాసాని వెంకటయ్య పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

చిట్యాల, జనవరి 7 : రజక వృత్తిదారుల సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను చిట్యాల మాజీ సర్పంచు జిట్ట నగేశ్ ఆదివారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అవిశెట్టి శంకరయ్య, ఐతరాజు నర్సింహ, అక్కెనపల్లి నాగయ్య, నలప రాజు శేఖర్ పాల్గొన్నారు.

సినీ నటి శ్యామలకు లిటిల్ సోల్జర్స్ చేయూత

సినీ నటి పావలా శ్యామలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ సభ్యులు

నకిరేకల్, జనవరి 7 : గుంటూరు జిల్లా ఉన్నత బ్రాహ్మణ కుటుంబంలో పుట్టి పదుల ఎకరాల ఆస్తి పోయి పూట గడవడం కష్టంగా మారింది ఆమెకు. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం లేని క్యారెక్టర్ ఆర్టిస్ట్. ఆమె వేయని నాటకం లేదు. నటించని పాత్ర లేదు. 3000పైగా నాటకాలు, 350 పైగా సినిమాలు. 30 ఏండ్ల సినీ జీవితం. ప్రస్తుతం దినదినగండంగా బతుకు ఈడుస్తూ కన్నీళ్లతో కడపు నింపుకుంటున్న సినీ నటి పావలా శ్యామలను ఆదివారం హైదరాబాద్ బోడుప్పల్‌లో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ పలుకరించింది. గుండెలో 3 హోల్స్, కిడ్నీ ఇన్‌ఫెక్షన్, ఆరోగ్యం చెడిపోయి డబ్బులు లేక ఎటుపోవాలో, ఎవరినీ కలువాలో తెలియక సాయం కోసం ఎదురు చూస్తున్నది. భర్త మూడేళ్ల క్రితం మరణించాడు. రెండళ్లుగా టీబీతో బాధపడుతున్న ఒక్క బిడ్డకు ఒక్క పూట ఐనా కడుపు నింపడానికి ఎవరైనా సాయం చేయలేకపోతారా అని ఎదురుచూస్తున్నానని చెప్పుకొచ్చింది. చలించిన ఫౌండేషన్ సభ్యులకు ఆమెకు రూ.20,200 నగదును ఆర్థిక సహయంగా అందజేశారు.కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రతినిధులు బ్రహ్మదేవర నరేశ్, కర్నాటి నరేశ్, తాటి మురళి, బొడుకుంటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మిర్యాలగూడ : కేఎస్ఎం డిగ్రీ కళాశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

మర్రిగూడ : శివన్నగూడెంలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

మిర్యాలగూడ : కేఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1994-97 బీఏ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించుకున్నారు. విద్యార్థులు తమ కళాశాలలో వారి గత స్మృతులను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కేఎస్ఎం డీజీ ఎస్.కోటయ్య, సీనియర్ అధ్యాపకులు రాంరెడ్డి, పూర్వ విద్యార్థులు కంచర్ల యాదగిరిరెడ్డి, కోటేశ్వర్‌రావు, పి.ప్రభాకర్‌రావు, రాజేశ్వరి, శ్రీనివాస్‌చారి, చంద్రయ్య, చెన్నా శ్రీనివా స్, లక్ష్మీనారాయణ, రంగనాథ్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని శివన్నగూడెం హైస్కూల్‌లో ఆదివారం 1989-90 విద్యా సంవత్సరానికి చెందిన 10వ తరగతి బ్యాచ్ విద్యార్థులుఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన నిర్వహించుకున్నారు. పాఠశాల ఆవరణలో విద్యార్థులు చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ చదువులమ్మ ఒడిలో సేద తీరారు. విద్య నేర్పిన గురువులకు పాదాభివందనం చేస్తూ ఆశీర్వాదం తీసుకున్నారు. చిన్న నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ స్నేహితులు పాఠశాలలో ఆడిపాడారు. గురువులను శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.

కార్యక్రమంలో గురువులు కుండం మదన్ రెడ్డి, సోమారెడ్డి, లాలూనాయక్, సర్పంచ్ చిట్యాల సబితా యాదగిరి రెడ్డి, మాజీ సర్పంచ్ చెర్కు లింగం గౌడ్, ప్రముఖులు సిరిప్రగడ ఆనందరావు, చిట్యాల రంగారెడ్డి, రాపోలు యాదగిరి, పూర్వ విద్యార్థులు వంగాల యాదగిరి రెడ్డి, శ్రీశైలం,ముడిగె నర్సింహ, బోడ వెంకటయ్య, ముడిమాలపు శ్రీను,యాదయ్య, వెంకట్‌రెడ్డి,నర్మద, ధనమ్మ,వెంకటయ్య, వేణు, సమ్మారెడ్డి, ఐతగోని వెంకట య్య, పెంటాజీ, బన్సీలాల్ పాల్గొన్నారు.

నెల్లూరు రోడ్డు ప్రమాదంలో ఇద్దరు జిల్లా వాసుల మృతి

నేరేడుచర్ల, జనవరి 7 : ఏపీలోని నెల్లూరు జిల్లాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో నేరేడుచర్ల పట్టణానికి చెందిన మహిళ మృతి చెందగా ఆమె కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. నేరేడుచర్లకు చెందిన మంత్రిప్రగడ సీతమ్మ (56) భర్త కాలం చేయగా కొడుకు సీతారాంతో కలిసి పట్టణంలోని వెంక్రటామా థియేటర్ సమీపంలో నివాసం ఉంటుంది. నెల్లూరులో నివాసం ఉంటున్న తన కూతురు కీర్తి అల్లుడు సునీల్ సంక్రాంతి పండుగకు రావాలని పిలువడంతో కొడుకుతో కలిసి సీతమ్మ శనివారం రాత్రి తిరుపతి వెళ్తున్న మిర్యాలగూడ డిపోకు చెందిన బస్సును ఎక్కింది. ఆదివారం తెల్లవారుజామున ఉదయం 6 గంటల సమయంలో నెల్లూరు జిల్లా గూడూరు మండలం ముంచెర్ల వద్ద హైవేపై రోడ్డు పక్కన నిలిపి ఉన్న లారీని గమనించని బస్సు డ్రైవర్ లారీని వెనుక నుంచి కొట్టాడాడు. దాంతో బస్సు డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందగా ఆయన వెనుక సీట్‌లో కూర్చున్న సీతమ్మ, సీతారాం తీవ్రంగా గాయపడ్డారు. చికిత్స కోసం సమీపంలోని కావలి ఆస్పత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో సీతమ్మ మృతి చెందింది. సీతారాం పరిస్థితి సైతం విషమంగా ఉన్నట్లు బంధువులు తెలిపారు. మృతిచెందిన డ్రైవర్‌ను దామరచర్ల మండలం తాళ్లవీరప్పగూడేనికి చెందిన పోకల వినోద్‌కుమార్ (28)గా గుర్తించారు.

ఎస్‌పీఎం కార్మికుడికి ఆర్థిక సాయం

నకిరేకల్, జనవరి 7 : నకిరేకల్ పట్టణంలోని 1వ వార్డుకు చెందిన బొడ్డు సైదులు 15 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించారు. రాష్ట్ర ట్రాన్స్ ఫార్మర్ల రిపేరింగ్ కార్మికుడిగా పనిచేస్తున్నాడు. దాంతో తోటి కార్మికులు ఆదివారం సైదులు నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సైదులు కుటుంబానికి రూ.34,300లను కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు బొమ్మకంటి జానకీరాములుగౌడ్, తేరాల శ్రీనివాస్, చిన్న శ్రీను, సైదిరెడ్డి, జిడుగు సోమయ్య, గణేశ్, సందీప్, నకిరేకల్ ఎస్‌పీఎం కార్మికులు పాల్గొన్నారు.